క్లుప్తంగా

రామాలయం పునర్నిర్మాణానికి రూ 1.20 లక్షల విరాళం


విరాళం అందజేస్తున్న దాతలు

హుజూర్‌నగర్ : పట్టణ పరిధిలోని గోవిందపురంలో రామాలయం పునర్నిర్మాణానికి శనివారం దాతలు రూ 1.20 లక్షల విరాళం అందజేశారు. మాజీ కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మజైలు దంపతులు రూ.లక్ష, ఆసోదు సుజాత శ్రీనివాస్ రూ.10 వేలు, కామల్ల క్రాంతి ప్రసన్నకుమారి రూ.10 వేలను ఆలయ కమిటీ చైర్మన్ ఇట్టిమల్ల శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు ఇట్టిమల్ల బెంజిమెన్, దాసరి రాంబాబు, ఊదరి రంజిత్, ముడుసు పాపారావు, పాశం కోటమ్మ, రాములు, రాజేష్, భిక్షం, ధనమూర్తి పాల్గొన్నారు.

బాప్టిస్ట్ చర్చి అభివృద్ధికి రూ.5 లక్షలు అందజేత


చర్చి పాస్టర్‌కు విరాళం అందజేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన వెంకట్‌రెడ్డి

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల గ్రామంలో గల ఉప్పలదేవి సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అభివృద్ధికి మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు శనివారం చర్చి పాస్టర్ పి.శ్యాండేవిడ్, అభివృద్ధి కమిటీకి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, పాలకీడు మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్ రూ.5 లక్షల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, పాలకీడు మాజీ జెడ్పీటీసీ బుచ్చి మోతీలాల్‌నాయక్, మోదాల వెంకట సైదులు, పాండునాయక్, పగిడిపాటి సైదిరెడ్డి, జొన్నలగడ్డ సైదులు, అబ్రహం, దేవయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామానికి చెందిన మాడుగుల రామాంజి తల్లి మాడుగుల సుగుణమ్మ (54) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన రామాంజి స్నేహితులు రూ.10 వేల నగదుతో పాటు 25 కిలోల బియ్యాన్ని శనివారం బాధిత కుటుంబానికి అందజేసి చేయూతనిందించారు. కార్యక్రమంలో సంఫిశెట్టి రాము, రాజకొండ నరేష్, ఆలేటి మహేష్, పంది నాగబాబు, ముంత లింగయ్య, గడ్డం వీరేంద్ర, అనంతు గురునాధం, సుంకరి సతీష్, వినోద్ పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, సంపత్‌రెడ్డి తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన నందిగామ నరేందర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం హుజూర్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య గౌడ్, సీపీఎం జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, చీకూరి అంజయ్య, భిక్షం, రామయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరఘునాథస్వామి మాస కల్యాణోత్సవం


కల్యాణ వేడుకలో అర్చకులు, భక్తులు

అనంతగిరి : మండల కేంద్రంలోని శ్రీరఘునాథస్వామి ఆలయంలో స్వామివారి మాస కల్యాణోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయలంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో శ్రీహరిహర అయ్యప్పస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి వాసు, డేగ కొండయ్య, కక్కిరేణి రామారావు, ప్రభాకర్, కత్రం బాపూజి రెడ్డి, ఉపేందర్, పిచ్చయ్య, వంగాల రాజు, రాజకుమారి, రమ, సునీత, తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో మహిళా న్యాయవాదులను సన్మానిస్తున్న జడ్జి జిట్టా శ్యాం కుమార్


కోదాడలో మహిళలను సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు


హుజూర్‌నగర్ : మహిళలను సనానిస్తున్న ఐద్వా, సీపీఎం నాయకులు

మగువ.. సృష్టికి ప్రతిరూపం

హుజూర్‌నగర్ : మగువ సృష్టికి ప్రతిరూపం అని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక న్యాయస్థానంలో మహిళా న్యాయవాదులను, న్యాయశాఖ మహిళా సిబ్బందిని ఆయన శాలువాలతో సత్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జిని న్యాయవాదులు సత్కరించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు ఎస్.రేణుకాదేవి, ఎస్.ప్రదీప్తి, ఎం.దీపిక, జె.సంధ్య, న్యాయశాఖ మహిళా సిబ్బంది సుశీల సత్యవతి, కవిత, సంధ్య, శిరీష, సాయి సరస్వతి, మహేశ్వరి, మాధవి, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మహిళల్లో చైతన్యం పెరిగింది

గరిడేపల్లి : సమాజంలో మహిళల్లో చైతన్యం పెరిగిందని, అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ ఇన్‌చార్జ్ డి.నరేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ మహిళా రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేవీకే సెరికల్చర్ శాస్త్రవేత్త మాధురి, శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్, నరేష్, ఆఫీస్ సూపరింటెండెంట్ ఉపేందర్, హర్షిని, రఘురాం పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర కీలకం

గరిడేపల్లి : తెలంగాణ రాష్ట్రం కోసం జరిగి ఉద్యంలో మహిళల పాత్ర కీలకమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం గరిడేపల్లి మండల కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో కడియం వెంకట్‌రెడ్డి, గుగులోతు కృష్ణనాయక్, కేఎల్‌ఎన్‌రెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బచ్చు శ్రీనివాస్‌రెడ్డి, స్వప్న, అమర్‌గౌడ్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

హుజూర్‌నగర్ : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఐద్వా, సీపీఎం ఆధ్వర్యంలో పలువురు మహిళలను సన్మానించారు. మాజీ కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, నాయకులు వి.సైదులు, లింగమ్మ, లక్ష్మి, ఆదిలక్ష్మి, లక్ష్మమ్మ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రీన్ వుడ్ పాఠశాలలో..

పట్టణంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులకు ఆటలు, పాటలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గంపల శిరీష, ఉపాధ్యాయినులను పాఠశాల డైరెక్టర్ తుమ్మ సరిత సన్మానించారు. పాఠశాల చైర్మన్ తుమ్మ మర్రెడ్డి, కరస్పాండెంట్ కృష్ణారావు, హెచ్‌ఎం రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో..

మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో పలువురు మహిళలను సన్మానించారు. అనంతరం 70 మందికి పేద విద్యార్థినులకు మేకప్ కిట్లు, టవల్స్ పంపిణీ చేశారు. ఆయా క్లబ్‌ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాధవరాయినిగూడెంలో..

హుజూర్‌నగర్ పరిధిలోని మాధవరాయినిగూడెంలో కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి.. ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గడ్డం వెంకటమ్మ, ఓర్సు కుమారి పాల్గొన్నారు.

స్త్రీ లేని సమాజాన్ని ఊహించలేం

అనంతగిరి : స్త్రీ లేని సమాజాన్ని ఊహించలేమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం బీసీ హక్కుల సాధన సమితి మహిళా నాయకులను సన్మానించారు. సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి ఇనుగుర్తి వెంకటరమణాచారి, నిగిడాల వీరయ్య, దేశగాని సైదులు, సాదె నాగేశ్వరరావు, మట్టపల్లి నారాయణ, రాజ్యం, అరుణ, ఉష పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కోదాడ పట్టణం, మండల పరిధిలో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కూచిపూడిలో మాజీ ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడారు. టీఎన్జీఓ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మసుధీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అదేవిధంగా కోదాడ సెంట్రల్ బ్యాంకులో మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మఠంపల్లి : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కుక్కడపు సంధారాణి అన్నారు. శనివారం మఠంపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించి మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు వంగవీటి భూలక్ష్మి, శ్యామల, జ్యోతి, సుజాత, లక్ష్మమ్మ, సుధ, కుమారి, పావని, అమృత తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు మహిళా రైతులను, అధికారులను, సిబ్బందిని సన్మానించారు. ఎంపీటీసీ విజయకుమారి, స్థానిక పంచాయతీ కార్యదర్శి ఎలకా ఉమారాణి, కరివిరాల పంచాయతీ కార్యదర్శి అన్వర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

చిలుకూరు : చిలుకూరు మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ శాఖ గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావు, మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్‌లో మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ గిరిబాబు, ఎస్‌ఐ రాంబాబుగౌడ్, కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మదర్‌థెరిస్సా విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కె.ఆంటోని, వెంకటేశ్వర్లు, వెంకయ్య తదితరులు ఉన్నారు.

గోపాలపురంలో..

మండలంలోని గోపాలపురంలో సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ మహిళా కూలీలను సన్మానించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటయ్య, భిక్షం, నర్సింహాచారి, వ్యవసాయ కూలీలు చీకూరి నాగేంద్రమ్మ, వాణి, శోభారాణి, నాగమణి, సైదమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరికొప్పుల నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లను సన్మానించారు. కార్యక్రమంలో సిరికొప్పుల విజయలక్ష్మి, కొమ్మరాజు శ్రీను, సాయిచరణ్, నాగమణి, వరలక్ష్మి, రవళి, రమణ, దేవి, శైలజ, ఆశా వర్కర్లు తులసి, సీత, సునిత, రజిత, మంజుల, పావని, రాజ్యం, యశోద, తదితరులు ఉన్నారు.

మహిళా ప్రిన్సిపాల్‌కు సన్మానం

మోతె : మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయశ్రీని మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : మండలంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో మహిళలు కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాశీ నాగార్జున రమాదేవి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పూసోజు పద్మ, చందూరి జయప్రద, అన్నపూర్ణమ్మ, భిక్షమమ్మ, రమ్య, జ్యోతి పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్‌కు సన్మానం..

మునగాల పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ జ్యోతిని ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది శాలువాతో సత్కరించారు. అదేవిధంగా మాధవరం గ్రామపంచాయతీలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో పలువురు మహిళలను సన్మానించారు. ముందుగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. కొక్కిరేణిలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా కానిస్టేబుళ్లు లావణ్య, చందన, మమతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ జి.అజయ్ కుమార్, ఏఎస్‌ఐ మల్సూర్, హెడ్ కానిస్టేబుల్ అప్పారావు పాల్గొన్నారు.


నడిగూడెం గ్రామ పంచాయతీ వర్కర్‌ను సన్మానిస్తున్న అధికారులు


చిలుకూరు : సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నారాయణరావు, మహిళలు


హుజూర్‌నగర్‌రూరల్ : మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాల వేస్తున్న సుతారి శ్రీనివాసరావు


మోతె : ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు


మునగాల : వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేస్తున్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం నాయకులు


మఠంపల్లి : కేక్ కట్ చేస్తున్న ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకులు, మహిళలు


అనంతగిరిలో మహిళలను సన్మానిస్తున్న బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు


చిలుకూరు : మండల పరిషత్ కార్యాలయంలో మహిళా అధికారులు, సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీడీవో, కార్యదర్శులు


మునగాల : పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌ను సత్కరిస్తున్న ఎస్‌ఐ, పోలీసు సిబ్బంది


నడిగూడెం : మహిళా కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న ఎస్‌ఐ అజయ్ కుమార్, తదితరులు


కోదాడ : మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ విజయం సభ్యులు


గరిడేపల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


హుజూర్‌నగర్‌రూరల్ : మహిళా కూలీలను సన్మానిస్తున్న సీపీఎం నాయకులు

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

- సీనియర్ సివిల్‌జడ్జి జిట్టా శ్యాంకుమార్

హుజూర్‌నగర్ : లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం లభిస్తుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా స్థానిక న్యాయస్థానంలో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడం వల్ల ఇరుపక్షాలు విజయం సాధించినట్లవుతుందని అన్నారు. కాగా, ఈ లోక్ అదాలత్ లో 2,862 క్రిమినల్ కేసులు, 11 సివిల్ కేసులలో కక్షిదారులు రాజీపడగా వాటిని న్యాయమూర్తి కొట్టివేశారు. కక్షిదారులు వివిధ బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.90 వేలు చెల్లించారు. 2,809 కేసులలో తమ నేరాలను అంగీకరించిన కక్షిదారులకు జడ్జి రూ.3,73,300 జరిమానా విధించగా చెల్లించారు. ఆ పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని జడ్జి ఆదేశించారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాసరావు, సీహెచ్.యాదగిరి, కె.బాలకష్ణ, సైదా హుస్సేన్, సీహెచ్.వెంకటేశ్వర్లు, కె.నాగార్జున, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వలంటీర్లు, కక్షిదారులు పాల్గొన్నారు.


కోదాడరూరల్: మాట్లాడుతున్న సివిల్ జడ్జి సురేష్

రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు : జడ్జి

కోదాడరూరల్ : కక్షిదారులు పంతాలకు పోతే చివరికి ఒక్కరే గెలుస్తారని, అదే రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో వారు మాట్లాడారు. కేసులను రాజీ చేసుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతాయని అన్నారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌ఆర్‌కె మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రాంరెడ్డి, ధనలక్ష్మి, హేమలత, రమాదేవి, రజిని ఉన్నారు.

రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయం

నేరేడుచర్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమని, ఆయన వ్యవహార శైలినే అందుకు నిదర్శనమని బీఆర్‌ఎస్ పార్టీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్లలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ ఎన్నికల ప్రచారం చేశాడో అక్కడ బీజేపీ అభ్యర్థులు గెలుపొందారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే తమ ఓటమికి కారణమని స్వయంగా సీఎం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ఎంపీపీ లకుమళ్ల జ్యోతిని సత్కరించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ నేరేడుచర్ల, పాలకీడు మండలాల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, అంజిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ సైదులు, నాయకులు కొప్పుల సైదిరెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, చందమళ్ల జయబాబు, ఎల్లబోయిన లింగయ్య, సైదులు, సాయి, మార్కెండేయ, శ్రీనువాస్, పిచ్చిరెడ్డి, రాములు, నాగరాజు, శేఖర్, సుదర్శన్ ఉన్నారు.


మాజీ ఎంపీపీ లకుమళ్ల జ్యోతిని సన్మానిస్తున్న ఒంటెద్దు నర్సింహారెడ్డి, నాయకులు

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ సరోజ

గరిడేపల్లి : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంపీడీఓ సరోజ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. అనంతరం మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ చలికంటి నరేష్, ఏపీఓ రాయికింది సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, మేకపోతుల సరిత, త్రిపురం జయమ్మ, బండ మాధవి, పీఈటీ ధనలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

సమాజంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది


లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న నాయకులు

పాలకవీడు : సమాజంలో మహిళలల పాత్ర వెలకట్టలేనిదని మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను సన్మానించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌వీ.సుబ్బారావు, మాజీ జెడ్పీటీసీ మాళోతు మోతీలాల్, జ్యోతి, వెంకటేశ్వర్లు, కోటయ్య, నాగయ్య, శ్రీకాంత్, శేషు, బాలసైదా పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు వేళాయే..


ముస్తాబైన లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

- నేటి నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేడుకలు ప్రారంభం
- 13న స్వామివారి కల్యాణం
- ఏర్పాట్లు పూర్తి చేసిన కమిటీ

మునగాల : మండలంలోని రేపాల శివారులో గుట్టపై గల స్వయంభూ శ్రీరాజ్యలక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయంలో పదిరోజుల పాటు వేడుకలు వైభవంగా కొనసాగనున్నాయి.


13న స్వామివారి కల్యాణం..

బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారు సిరిపురం నుంచి వేంచేయుట, 10వ తేదీన అధ్యయనోత్సవం, 11న పరమ పదోత్సవం, 12న రాత్రి 8గంటలకు ధ్వజారోహణం (గరుడముద్ద), 13వ తేదీన సాయంత్రం ఆరు గంటలకు డోలోత్సవం, అదేరోజు రాత్రి పదిగంటలకు స్వామివారి ఎదుర్కోళ్ల ఉత్సవం, రాత్రి 12 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. అదేవిధంగా 14న ఉదయం పదిగంటలకు లక్ష్మికుంకుమార్చన, రాత్రి 8 గంటలకు గరుడసేవ, 15వ తేదీన రాత్రి 8గంటలకు రథోత్సవం, 16న ఉదయం చక్రతీర్థం, రాత్రి 8 గంటలకు పూర్ణాహుతి, ధ్వజారోహణం, దోపు ఉత్సవం, 17న రాత్రి పది గంటలకు గాంధోళి (వసంతోత్సవం), 18న రాత్రి 9 గంటలకు స్వామివారి పవళింపు సేవ, రాత్రి 12 గంటలకు పన్నెండు సేవల అనంతరం స్వామివారిని సిరిపురం గ్రామానికి ఊరేగింపుగా తీసుకెళ్లడం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలను, స్వామివారి కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు చివలూరి రామకృష్ణాచార్యులు, అర్చక స్వాములు చివలూరి విఖానసచార్యులు, చివలూరి సాయి కృష్ణమాచార్యులు, చివలూరి లక్ష్మీనరసింహచార్యులు వేద మంత్రాల నడుమ నిర్వహించనున్నారు.

ఆలయం.. అభివృద్ధికి ఆమడ దూరం

శ్రీలక్ష్మీనరసింహుడి ఆలయానికి దాదాపు 70 ఎకరాల భూమి ఉంది. కానీ కౌలు రైతులు కౌలు చెల్లించడం లేదు. దీంతో ఆదాయం లేక ఆలయం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. దేవస్థాన కమిటీ సభ్యులు ప్రతియేటా దాతలు అందించే విరాళాలతోనే స్వామివారి కల్యాణం, బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు.

అన్ని ఏర్పాట్లు చేశాం



శ్రీరాజ్యలక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి కల్యాణంతో పాటు పదిరోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి.

– చినరామయ్యయాదవ్, ఆలయ కమిటీ చైర్మన్, రేపాల